క్లుప్తంగా

కైలాసభూమి అభివృద్ధికి రూ.3.50 లక్షల విరాళం



మార్టేరు కైలాసభూమిలో అభివృద్ధి కమిటీకి విరాళం అందజేస్తున్న జోగిరెడ్డి దంపతులు

పెనుమంట్ర: మార్టేరులోని కై లాస భూమి అభివృద్ధిపనులకు మార్టేరు–1 ఎంపీటీసీస భ్యులు కర్రి అనురాధా జోగిరెడ్డి దంపతులు రూ. 3.50 లక్షలు విరాళం అందించారు. ఈ మేరకు శనివారం కైలాసభూమి వద్ద అభివృ ద్ధి కమిటీ సభ్యులకు రూ. 3.50 లక్షల చెక్కును అందజేశారు.

మెయిన్‌రోడ్డులో ఆక్రమణలు తొలగించాలి

నరసాపురం: పట్టణంలోని మెయిన్‌రోడ్డు ముఖ్యంగా ప్రకాశంరోడ్డులో ఫుట్‌పాత్ వ్యాపా రులు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగిం చాలని మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వర రావు సూచించారు. శనివారం కమిషనర్ సిబ్బందితో కలిసి మెయిన్‌రోడ్డు ఆక్రమణల ప్రాంతాన్ని సందర్శించారు. ఫుట్‌పాత్ వ్యాపా రులతో మాట్లాడారు. ఆక్రమణలు కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఇబ్బందులు పడుతున్నామని ప్రజల నుంచి అధిక సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. స్వచ్ఛందంగా ఆక్రణలు తొలగించక పోతే, పోలీసు శాఖ సాయం తీసుకుని ఆక్రమ ణల తొలగింపు చేపడతామని హెచ్చరించారు.

ధాన్యం కొనుగోళ్లపై అవగాహన



ధాన్యం కొనుగోళ్లుపై అవగాహన కల్పిస్తున్న సివిల్ సప్లయిస్ నిపుణులు

పెనుగొండ: సార్వా ధాన్యం కొనుగోళ్లు రెండో వారం నుంచి ప్రారంభించనున్నట్లు వ్యవసాయ విస్తరణాధికారి బి.నాగరాజు తెలి పారు. శనివారం పెనుగొండ తహసీల్దారు కార్యాలయంలో ధాన్యం కొనుగోలు–సార్వా 2023పై అవగాహన సదస్సు నిర్వహించారు. సివిల్ సప్లయిస్ సాంకేతిక నిపుణులు కె.ప్రశాం త్, కె.జాన్‌లు అవగాహన కల్పించారు. కొనుగోళ్లల్లో పాటించాల్సిన నిబంధనలు వివ రించారు. నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం పరీక్షలు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో ఎండీ ఇస్మాయిల్, ఎంపీడీఓ ఎస్.శ్రీనివాస్ దొర తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో ఏనుగు సంబరం

సాక్షి, భీమవరం: భీమవరం న్యాయశాఖ నాలుగో తరగతి ఉద్యోగుల యూనియన్ ఆధ్వ ర్యంలో స్థానిక రెస్ట్‌హౌస్‌రోడ్‌లో వేణుగోపాల స్వామి ఆలయం వద్ద దసరా ఉత్సవాల్లో భాగంగా 101వ బేతాళ పూజ ఏనుగు సంబ రాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమం లో ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు డి.పశుపతి, అధ్యక్షుడు బి.గోపిచంద్, కె.శ్రీనివాస్, కేఎస్‌వీ సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భర్త వేధింపులపై ఫిర్యాదు

సాక్షి, భీమవరం: భర్త వేధిస్తున్నాడంటూ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టుటౌన్ ఏఎస్సై మోహనరావు శనివారం చెప్పారు. పట్టణం లోని బలుసుమూడికి చెందిన కొల్లాబత్తుల రాజేష్, నవీనను ఐదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వారికి ఒక పాప ఉంది. అయితే రాజేష్ ఇటీవల శారీరకంగా వేధించ డంతో నవీన పోలీసులను ఆశ్రయించింది.

పేకాడుతున్న ముగ్గురి అరెస్ట్

కాళ్ల: మండలంలోని బొండాడపేట గ్రామంలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కాళ్ల పోలీసులు శనివారం తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు సిబ్బందితో కలి సిదాడిచేసి వారి వద్ద నుంచి రూ 4230 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిం దితులపై కేసు నమోదు చేసినట్లు కాళ్ల ఎస్సై వీర భద్రరావు తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చికిత్స పొం దుతూ మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసకుంది. పోలీసులు తెలిపిన వివ రాలు ప్రకారం ఈ నెల 2న నాగేంద్రపురం గ్రామంలో తిరుమాని ఉదయ భాస్కరరావు తన పెన్షన్ సొమ్మును ఇంట్లో ఎక్కడో పెట్టి భార్య జయలక్ష్మి (48) తీసిందని అనుమా నంతో ఆమెపై దాడి చేసి గాయపరిచాడు. గాయపడ్డ జయలక్ష్మిని భీమవరం ప్రభుత్వా సుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం గుంటూరులోని ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. శనివారం చికిత్స పొందుతూ జయలక్ష్మి మృతి చెందింది. కుమారుడు తిరుమాని రాజు ఫిర్యాదు మేరకు ఎస్సై బి. మోహన్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శరవేగంగా ఆసుపత్రి భవనాల నిర్మాణం

- రూ.13.50 కోట్లతో 100 పడకల ఏరియా ఆసుపత్రి భవనం నిర్మాణం
- లంకలకోడేరు, దొడ్డిపట్లలో రూ.3 కోట్లతో నూతన భవనాలు



పాలకొల్లు ఏరియా ఆసుపత్రి నిర్మిస్తున్న దృశ్యం



లంకలకోడేరులో నూతన భవనం నిర్మించిన దృశ్యం

పాలకొల్లు అర్బన్: పేదల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ, ఏరియా ఆసుపత్రుల్లో రోగులకు సకల సౌకర్యాలు కల్పించడానికి చిత్త శుద్ధితో కృషి చేస్తుంది. దీనికోసం వందలాది కోట్లు ఖర్చు చేస్తుంది. రోగులంతా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించడం కోసం 30 రోజుల పాటు రాష్ట్రమంతా వాడవాడలా ఆరోగ్య సురక్షా శిబిరాలు నిర్వహించి ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య సేవలందించారు. అలాగే వేలాది రూపాయల విలువైన మం దులు ఉచితంగా అందజేశారు. అలాగే శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలను నూతనంగా నిర్మించడా నికి నిధులు విడుదల చేసింది. పాలకొల్లు నియోజకవర్గం లోని మేడపాడు, లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లను రూ.3 కోట్లతో నూతన భవనాలు నిర్మించారు. రూ.1.50 కోట్లతో లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన పనులు పూర్తయ్యాయి. కేవలం చిన్నచిన్న పనులు మాత్రమే చేయాల్సి ఉంది. ప్లంబింగ్, ఎలక్ట్రికల్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. అలాగే మేడపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన పనులు కూడా రూ.1.50 కోట్లతో నిర్మిస్తున్నారు. ఈ పనులు 70 శాతం పూర్తయ్యాయి. అలాగే ఆచంట నియోజక వర్గంలోని ఆచంట వేమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం కూడా రూ.1.50 కోట్లు వ్యయం చేసి నిర్మిస్తున్నారు. ఈ భవనాల్లో సాధారణ, శస్త్ర చికిత్సలు చేయడానికి ఆధునిక వసతులతో భవనాలు నిర్మించారు. అలాగే ఈ భవనాల్లో మంచాలు కూడా రోగులకు సౌకర్యకరంగా ఉంటాయి.

రూ.13.50కోట్లతో...

పాలకొల్లు ఏరియా ఆసుపత్రిని రూ.13.50 కోట్లతో ఆధుని కీకరణ చేస్తున్నారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయి. పాత భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఏరియా ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా వర్గోన్నతి చేసి ఆధునికీకరణ చేస్తున్నారు. అలాగే రూ.13.50 కోట్లతో ఏరియా ఆసుపత్రికి నూతన భవనం నిర్మిస్తున్నారు. కొత్తగా నిర్మించనున్న ఏరియా ఆసుపత్రి చుట్టూ పూడిక పనులు చేయాల్సి ఉంది.

పది రోజుల్లో పనుల పూర్తి



పది రోజుల్లో లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు పూర్తి కానున్నాయి. ఇటీ వల జిల్లా వైద్యాధికారి కూడా పరిశీలించారు. పంబ్లింగ్, ఎల క్ట్రికల్ పనులు పూర్తి చేసి పీహెచ్‌సీని అప్పగిస్తామని ఇంజినీరింగ్ అధికారులు హామీ ఇచ్చారు. అలాగే త్వరలోనే ఈ ఆధునిక భవనం ప్రారంభం కానుంది.

– అడ్డాల ప్రతాప్‌కుమార్, మెడికల్ ఆఫీసర్, లంకలకోడేరు

ఏరియా ఆసుపత్రి పూడికకు నిధులు



ఇటీవల ఏరియా ఆసుపత్రి భవనం పరిశీ లించాను. ఏరియా ఆసుపత్రి ముందు రోడ్డు అధ్వానంగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని వైద్యులు మా దృష్టికి తీసుకువచ్చారు. నాలుగు రోజుల్లోనే మునిసిపల్ సాధారణ నిధులు రూ.2.50 లక్షలు ఖర్చు చేసి సీసీ రోడ్డు నిర్మించాం. అలాగే ఏరియా ఆసుపత్రి నూతన భవనం చుట్టూ పూడిక చేయడానికి నిధులు ప్రతిపాదించాం.

– గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి), వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్

కార్యకర్తకు మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు అండ



పెనుగొండ: విజయ భాస్కరరావుకు భరోసానిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



పెనుగొండ: జోరువానలో తామరాడలో పర్యటిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



పెనుమంట్ర: మార్టేరులో శ్మశానవాటిక అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పెనుగొండ: షుగర్ వ్యాధితో కాలును పోగొట్టుకొన్న వడలి కి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త గుమ్మడి విజయ భాస్కర రావుకు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరు కువాడ శ్రీరంగనాథరాజు అండగా నిలిచారు. కృత్రిమ కాలు అమర్చుకోవడానికి గాను రూ.75 వేలు ఆర్థిక సహాయాన్ని తూర్పుపాలెంలో శనివారం అందజేశారు. దీంతో పాటు షుగర్ వ్యాధిని అదుపులో ఉంచడానికి గాను ఉత్తమ వైద్యం అందించడానికి భీమవరంలోని వైద్యులు వద్దకు సిఫారుసు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కాసాని విజయలక్ష్మీ పెద్దిరా జు, ఎంపీటీసీలు రెడ్డి గణేశ్వరరావు, చిటికెన గంగాభవానీ బాబీ, పార్టీ అధ్యక్షుడు బండారు దుర్గా ప్రసాద్, బీసీసెల్ మం డల కన్వీనరు కాసాని శ్రీనివాస్, బూత్ లెవెల్ ఏజెంట్ ఏను గుపల్లి శ్రీనువాసులు, గుమ్మడి ప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీరంగనాథరాజును సత్కారం

పెనుమంచిలిలో సీతారామ కాపు కల్యాణ మండపానికి రూ.20 లక్షలు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజును కాపు సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు. శనివారం తూర్పుపాలెంలో శ్రీరంగనాథరా జును మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గణేషుల శేషవేణి సుబ్బారావు, సం ఘ నాయకులు పాల్గొన్నారు.

జోరువానలో తామరడలో పర్యటన

జోరువానలోనూ మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్య క్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు శనివారం తామరాడలో సమస్యలను పరిశీలించారు. తామరాడలో డ్రైయినేజీ సమ స్యతో ఇబ్బందులు పడుతున్నామంటూ గ్రామస్తులు మాజీ మంత్రిశ్రీరంగనాథరాజు దృష్టికి తీసుకు వెళ్లడంతో గ్రామం లో పర్యటించారు. గ్రామంలో డ్రైయినేజీ వ్యవస్థ లేకపోవడం తో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సత్వరం డ్రయినేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో రైతు భరోసా కేంద్రం సత్వరం నిర్మాణం జరిగి అయ్యప్ప స్వాముల మాలాధారణ చేసుకొని పూజలు నిర్వ హించడానికి గాను, ఆర్‌బీకే సిబ్బంది కమ్యూనిటీ భవనం ఖాళీ చేసి సొంత భవనంలోకి వెళ్లాలని సూచించారు. దీంతో పాటు కమ్యూనిటి భవన నిర్మాణానికి స్థలం కేటాయించి నిధులు మంజూరు చేస్తామన్నారు. తామరాడ పరిసర ప్రాం తాలకు అనువుగా ఉండేందుకు గాను మునమర్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మాకినీడి కోట సత్యనారాయణ, వైస్ ఎంపీపీ తోలేటి శ్రీను. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్య దర్శి దంపనబోయిన బాబూరావు, కార్యదర్శి కాకిలేటి బాపి రాజు, ఏఎంసీ డైరక్టరు కుసుమే రాంబాబు, కానూరి సత్యనా రాయణ, సుంకర నాగబాబు, తిక్కిరెడ్డి పవన్‌కుమార్, కుడిపూడి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కైలాసభూమి పనుల పరిశీలన

పెనుమంట్ర: మార్టేరు గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో సుమారు రూ. 50 లక్షల ప్రజా విరాళంతో చేపట్టి పూర్తిచేసిన కై లాస భూమి అభివృద్ధి పనులను మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు చెరకువాడ శ్రీరంగనాథరాజు శనివారం పరిశీలిం చారు. మార్టేరులో ఎంతోకాలంగా పరిష్కారానికి నోచుకోని శ్మశాన వాటిక సమస్యను ఈ ఏడాది ఫిబ్రవరిలో మార్టేరు–1, 2 ఎంపీటీసీ సభ్యులు కర్రి అనురాధ జోగిరెడ్డి, గుడిమెట్ల లక్ష్మ ణరెడ్డిలతో పాటు పలువురు గ్రామనాయకులు శ్రీరం గనాథరాజు దృష్టికి తీసుకువెళ్లారు. కొందరు దాతలు కూడా ముందుకు వస్తున్నారని చెప్పడంతో ఫిబ్రవరిలో నిర్మాణానికి అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేశారు. సొసైటీ మాజీ అధ్యక్షులు వెలగల నారాయణరెడ్డి కొవ్వూరి బ్రహ్మేశ్వరరెడ్డి, సత్తి సుబ్బా రెడ్డి, గుత్తుల బోసు తదితర గ్రామపెద్దల సహకారంతో అభివృ ద్ధి కమిటీని నియమించారు. దీంతో పలువురు దాతలు ముంద కురావడంతో ఈ ఏడాది మార్చిలోనే అభివృద్ధి కమిటీ ఆధ్వ ర్యంలో నిర్మాణ పనులు ప్రారంభించి, కేవలం ఆరునెలల వ్యవధిలోనే కైలాసభూమి పనులను పూర్తి చేశారు. దీంతో శని వారం అభివృద్ధి పనులను పరిశీలించిన రంగనాథరాజు అభి వృద్ధి కమిటీ సభ్యులను ఆయన ప్రశంసించారు.

దూరప్రాంతాలకు వెళ్లి పింఛన్ అందజేత



పెనుగొండ: కాకినాడలో పింఛన్ అందిస్తున్న సిద్ధాంతం వలంటీరు పుష్పకుమారి



నరసాపురం రూరల్: మల్కిపురంలో రామతులసికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ రోధే

పెనుగొండ: వృద్ధులకు, వితంతువులకు, వికలాంగు లకు సేవలు వారి ఇంటి వద్దకే అందించాలన్న లక్ష్యం తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వలంటీర్లు నిబద్ధతను చాటుకొంటున్నారు. పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామానికి చెందిన కాకిత పల్లి మహాలక్ష్మీ కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకుని చికిత్స పొందుతుండడంతో ఆసుపత్రి కే వెళ్లి వలంటీరు చెన్నూరు పుష్పకుమారి పింఛన్ అందించారు. కాకినాడ వెళ్లి పింఛన్ అందిం చిన పుష్పకుమారిని సర్పంచ్ చింతపల్లి గనిరాజు(చం టి), ఎంపీటీసీలు చిన్నం ఏడుకొండలు గుత్తుల సత్యవతిలు అభినందించారు.


కొడమంచిలి నుంచి

ఆచంట మండలం కొడమంచిలికి చెందిన వలం టీరు పెచ్చెట్టి వెంకట రమణ గ్రామానికి చెందిన పింఛన్ లబ్ధిదారుడు బిరుదు కోట వెంకట్రావు అనారోగ్యంతో అంబేద్కర్ కోన సీమ జిల్లా రాజోలు మండలం పొన్నమండలో బంధువుల ఇం టి వద్ద ఉండడంతో వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. వెంకటరమణను గ్రామ సర్పంచ్ సుంకర సీతా రామ్ అభినందించారు.

నరసాపురంలో..

నరసాపురం రూరల్: మండలం మల్లవరం గ్రామానికి చెందిన జడ్డు రామ తులసి గత కొంతకాలంగా అనా రోగ్యం కారణాల వల్ల అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్కిపురం లోని తన పెద్దకుమారుని వద్ద ఉంటుం ది. విషయం తెలుసుకున్న వలంటీర్ చాబత్తుల రోధే మల్లవరం నుంచి సొంత ఖర్చులతో శనివారం మల్కి పురం వెళ్లి తులసికి పింఛన్ అందించింది.

సామాజిక సాధికార బస్సు యాత్రకు తరలిరావాలి



మట్టపర్రులో సామాజిక సాధికార బస్సు యాత్రపై ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

పోడూరు: పాలకొల్లు నియోజకవర్గంలో ఈ నెల 8న జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రకు పోడూరు మండలం నుంచి యువత, మహిళలు అధిక సంఖ్యలో తరలిరావాలని వైఎస్సార్‌సీపీ మం డల ఇంఛార్జి పితాని సత్యనారాయణ(చిన్నా) పిలు పునిచ్చారు .మట్టపర్రు గ్రామంలో శనివారం ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి పర్యటించి సామాజిక సాధికార బస్సుయాత్రపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నా మాట్లా డుతూ పూలపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి సామాజిక సాధికార బస్సు యాత్ర ప్రారం భమై గాంధీ బొమ్మల వరకు కొనసాగుతుందనీ, గాంధీ బొమ్మల సెంటర్‌లో బహిరంగ సభ ఉం టుందనీ, యువత, మహిళలు, అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని పిలుపుని చ్చారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన్న నాలుగున్నరేళ్లలో దళితులు, బడుగు, బల హీన వర్గాల సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. దేశంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా పరిపాలన చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొల్లాబత్తుల రవికుమార్, జేసీఎస్ కన్వీనర్ బళ్ల రాజశేఖర్, వైస్‌ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ, పెచ్చెట్టి ముత్యాలరావు, కుసుమె సుభాకర్, కాటిక ఆనంద్, దొమ్మేటి హరికృ ష్ణ, బండి బాలకృష్ణ, నేలపాటి రత్నంరాజు, కాటిక వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌ఎన్‌ఎం ప్రభుత్వ కళాశాలకు బెంచీల వితరణ

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని శ్రీ ఏఎస్‌ఎన్‌ఎం ప్రభుత్వ జూనియర్ కళాశా లకు శనివారం దాతలు నాలుగు బెంచీలు అందించారు. పాలకొల్లు జూనియర్ ఛాంబర్స్ ఇంటర్నేషనల్, పాలకొల్లు రైసింగ్ సంయుక్తంగా ఈ వితరణ చేశారు. దాతలు పడాల ప్రసాదం, వజ్ర దంత్ దంత వైద్యశాల డా.కావలి మౌని, జేసీఐ సభ్యులు మామిడి కౌశిక్, రేపాక మణిదీప్తి, రేపాక ప్రవీణ్‌ఖాను పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

నరసాపురం రూరల్: మొగల్తూరు గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను నరసా పురం ఆర్డీఓ ఎం.అచ్యుత అంబరీష్ శనివారం పరిశీలించారు. మొగల్తూరు పం చాయతీ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌ఓల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్లుకు పూర్తి సమాచారం ఇవ్వాలని పేర్లు సవరణ, చేర్పులు, మార్పులు అన్ని దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ అనిత కుమారి, ప్రధానోపాధ్యాయుడు వర్ధమాన్ రవిశంకర్ సర్కార్, బీఎల్‌ఓ కొల్లు దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దంత సమస్యలను అశ్రద్ధ చేయకూడదు



న్యాయశాఖ సిబ్బందికి దంత వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

నరసాపురం: దంత సమస్యలపై అశ్రద్ధ చూపకుండా, సరైన వైద్యం చేయించుకో వాలని నరసాపురం మండల న్యాయసేవాధి కార సంస్థ చైర్మన్, పదో అదనపు జిల్లా జడ్జి పి.విజయదుర్గ సూచించారు. పాలకొల్లు కేర్ డెంటల్ ఆస్పటల్, నరసాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సహకారంతో శనివారం కోర్టు వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. కోర్టు ఉద్యోగులు, సిబ్బంది, న్యాయ వాదులు, న్యాయవాద గుమస్తాలకు దంత వైద్య వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్ర మంలో సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాస రావు, జూనియర్ సివిల్‌జడ్జి కె.శ్రీనివాసరావు, డెంటల్ డాక్టర్ రాఘవేంద్ర బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చల్లా దానయ్యానాయుడు, ఆర్‌జీ కుమార్ పాల్గొన్నారు.

ముద్ర రుణాల మంజూరులో ఎస్‌బీఐ ముందంజ



ముద్ర రుణాలను అందిస్తున్న రీజనల్ మేనేజర్ గురవయ్య

నరసాపురం రూరల్: ముద్ర రుణాలు మంజూరు, యూనిట్లు స్థాపనలో భీమవరం రీజియన్ రాష్ట్రం లోనే ప్రథమస్థానంలో నిలి చినట్లు ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ గురవయ్య తెలి పారు. శనివారం నరసా పురం వచ్చిన సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లా డారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబం ధించిన రుణాల అందించడంలో తమ పరిధిలో సుమారు 10 వేల మందికి లబ్ధి చేకూర్చామన్నారు. ఈ పథకంలో ఐదుగురు సభ్యులకు బీమా సౌకర్యం ఉంటుందన్నారు. భీమవరం రీజియన్ పరిధిలో ఎస్‌బీఐకు 44 శాఖలు ఉన్నాయని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో డిపాజిట్ల రూపేణా రూ.320 కోట్లు రుణాల నిమిత్తం రూ.680 కోట్లు లక్ష్యంకాగా ఇప్పటి వరకూ రూ.100 కోట్లు డిపాజిట్లు, రూ.430 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. సమావేశంలో నరసాపురం బ్రాంచి మేనేజర్ చినమిల్లి రాము, ఎఫ్ఓ భానుతేజ, డిప్యూటీ మేనేజర్‌లు జి.రామకృష్ణ, దగ్గు విజయకుమార్ తదితరులు ఉన్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ



గణపతిహోమం నిర్వహిస్తున్న మాలధారులు

నరసాపురం రూరల్: మండలం లోని సీతారామపురంనార్త్ గ్రామంలో అయ్యప్పస్వామి దీక్షా మందిరం ఆధ్వర్యంలో శని వారం పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చినమిల్లి సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో గ్రామా నికి చెందిన అయ్యప్ప మాలధా రులు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. తొలుత గంగిపాముల బాబ్జి స్వామి దంపతుల ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించారు. అనంతరం 54 కలశాలతో గ్రామోత్సవాన్ని మేళతాళాలు, బాణసంచాకాల్పులతో అత్యంత వైభవంగా నిర్వహించారు. అనం తరం సుమారు 300 మంది అయ్య ప్పలకు భిక్ష పెట్టి, రాత్రి తాటిపా కకు చెందిన కృష్ణ గురుస్వామి నేతృ త్వంలో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్వాములు లక్కింశెట్టి కృష్ణ, పులపర్తి సురేష్, ఈలి శ్రీనివాసు, మాదాసు ఏడుకొండలు, దేశినీడి రమేష్, కొమ్ముల శ్రీను, చినమిల్లి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.